దేవాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోపాడు రిజర్వాయర్ వద్ద వెలసియున్న గంగా భవాని దేవస్థానం అభివృద్ధి పనులకు గురువారం జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్యతో కలిసి వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుసేన్‌రెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లి కరుణా కటాక్షాలతో ప్రతి ఏడాది సమృద్ధిగా వర్షాలు వస్తున్నాయన్నారు. దేవస్థానం పైన గోపురం కట్టించడం, చిత్రాలు రంగులు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమములో గట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి, కృష్ణయ్య, చప్పిడి అజయ్, మెస్త్రి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

అమరజీవి పొట్టి శ్రీరాములుకు వైసీపీ నేత జంకె నివాళులు

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన మహానుభావుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా వైస్సార్సీపి అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి నివాసంలో ఆయన చిత్ర పట్టానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ వెల్ఫేర్ సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు మరియు పట్టణ వైసిపి నాయకులు సయ్యద్ గౌస్ మొహిద్దీన్, పంబి వెంకటరెడ్డి, నల్లబోతుల కొండయ్య పాల్గొన్నారు.

గూడూరి సుబ్బారావుకు నివాళులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల కేంద్రమైన నాగులుప్పలపాడుకు చెందిన సీనియర్ పాత్రికేయులు గూడూరి అమరేశ్వర్ తండ్రి గూడూరు సుబ్బారావు దశదినకర్మ గురువారం నిర్వహించారు. టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కొండెపి ఎమ్మెల్యే స్వామి, సంతనూతల పాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, ఎరపతినేని శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తి, స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ బాబు, పర్చూరు టీడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కరణం వెంకటేష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,పాత్రికేయ సంఘాల నాయకులు, పాత్రికేయులు గూడూరు సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అంజిరెడ్డికి నివాళులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పోతవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నలమలపు కృష్ణారెడ్డి (బుల్లెట్) సోదరుడు నలమలపు అంజిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో గురువారం స్వగ్రామంలో దశదినకర్మ నిర్వహించారు. ఒంగోలు మేయర్ గంగాధర్ సుజాత, సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య, స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ బాబుతో పాటు పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు : తుఫానుతో నష్టపోయిన పొగాకు రైతులను ఆదుకోవాలని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్ బాబును పొగాకు బోర్డు డైరెక్టర్ మారెడ్డి సుబ్బారెడ్డి కోరారు. తుఫాను వలన పొగాకు రైతాంగానికి జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూడటానికి అద్దంకి శ్రీధర్‌బాబు గురువారం ఒంగోలు రావడం జరిగింది పత్రికా విలేకరుల సమావేశం ప్రత్యక్షంగా తోటలను చూడడం జరిగింది. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కూడా ఈడీ గారితో పాటు జరిగిన నష్టాన్ని చూసి ఏ విధంగా రైతాంగానికి సహాయం చేయగలము అవగాహనకి వచ్చారు. రైతాంగానికి జరిగిన నష్టాన్ని త్వరగా చేయాలి అని వారికి రిప్రజెంటేషన్లు పొగాకు బోర్డ్ సభ్యుల మారేడు సుబ్బారెడ్డి అందజేశారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఒంగోలు సి.వి.ఎన్.రీడింగ్ రూమ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో పొట్టి శ్రీరాములు ప్రాణార్పణం చేసిన ఈ రోజుకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొని పలు పర్యాయాలు జైలుకు వెళ్లిన సమర యోధుడు శ్రీరాములు అని అన్నారు. తెలుగు మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేపట్టి ప్రాణాలను త్యాగం చేసిన తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో మొదటిగా మన రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, ఇది పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తితో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనటంతో పాటు దళితులకు దేవాలయ ప్రవేశం కోసం నిరాహార దీక్ష చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, ఒంగోలు డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే సంకల్పంతో ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు కఠోర నిర్ణయంతో 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరుయ్యాడని, ఆంధ్ర రాష్ట్ర అవతరణతో పాటు భారతదేశంలో బాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడయినాడని,

హరిజనుల ఉద్దరణకు పాటుపడ్డాడని, అంతేగాక స్వాతంత్ర ఉద్యమంలో కూడా పొట్టి శ్రీరాములు గాంధీ మార్గంలో నడిచి అనేక ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించి స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తింపబడ్డారని, వారి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, ఆ మహోన్నత వ్యక్తిని స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఎఎస్‌పి (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, బి.మరియాదాసు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు, వెంకటేశ్వర రావు, యం.సులోచన, ఆర్‌ఐలు శ్రీహరిరెడ్డి, హరిబాబు మరియు డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

అమరజీవి త్యాగాలు వెలకట్టలేనివి
- మాజీమంత్రి శిద్దా రాఘవరావు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర మాజీమంత్రి, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ

నాయకులు శిద్దా రాఘవరావు ఒంగోలు శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శిద్దా రాఘవరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఐక్యత కోసం ప్రాణ త్యాగం చేసి అమరులైన కీర్తిశేషులు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మర్చి పోలేనిది అని అన్నారు. బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన మహనీయులు పొట్టి శ్రీరాములు. తుది శ్వాస వరకు ఆంధ్రుల కోసం పోరాడిన ఘనత మన పొట్టి శ్రీరాములు చరిత్ర అని అన్నారు. చెన్నయ్‌లో ఆయన నివాసం పొట్టి శ్రీరాములు స్మృతి వనంగా తీర్చిదిద్దే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది అని తెలిపారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరాలకు మార్గదర్శనం కావాలని ఆయన త్యాగాలను స్మరించుకుని మనం భాద్యతతో ముందుకి పోవాలని కోరుకుంటు న్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాపూజి మార్కెట్ కాంప్లెక్ అధ్యక్షులు కోడూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి యెస్.ఆర్. ఎమ్, ఎస్.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కందేపి ప్రభాకరరావు, ఇలింద్ర సత్య శ్రీనివాసరావు, బియ్యపు వరద రాజాం, పల్లపోతు శ్రీనివాసరావు, కూరపాటి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు కనమర్ల పూడి హరీప్రసాద్ పాల్గొన్నారు.

నేడు ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ మహాసభను జయప్రదం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీరెడ్డి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : యర్రగొండ పాలెం సీపీఐ ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ మహాసభను జయప్రదం చెయ్యాలని ఆ సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మీరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ నేటి పరిస్థితులలో విద్యారంగానికి అవసరమైనటువంటి మౌలిక వసతులను ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయాలని విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను మరియు ఉపాధ్యాయుల కొరతను వెంటనే పూర్తి చేయాలని ఆయన అన్నారు. అమ్మ ఒడి పథకాలు వర్తించిన వారికి గుర్తించి విద్యార్థులకు అమ్మ ఒడి అందే విధంగా విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నేటి పరిస్థితులు విద్యార్థి సంఘాలు యువత దేశానికి అవసరమని ఏదైనా సాధించాలంటే ఏఐఎస్ ద్వారానే సాధ్యమవు తుందని అన్నారు. విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ ద్వారా సాధించుకున్న హక్కులను విద్యార్థులకు తెలియజేశారు. గురువారం ఎర్రగొండపాలెం సిపిఐ ఆఫీస్‌లో జరగనున్న నియోజకవర్గ మహాసభకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి జీవి గురునాథం పాల్గొన్నారు.

వైసీపీ రైతు ప్రభుత్వం

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వైసీపీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. పుల్లలచెరువు మండలం రంగన్నపాలెం వద్ద నూతనంగా నిర్మించబోతున్న 220 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం చెక్కులు మంత్రి సురేష్ యర్రగొండపాలెం లోని క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. మొత్తం నలుగురు రైతులకు చెందిన 11.75 ఎకరాలు సబ్ స్టేషన్ కోసం ఇచ్చారు. వారికి 1 కోటి 28 లక్షల 12 వేలు 500 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా రైతులకు విద్యుత్ సమస్యలు తీరిపోతాయన్నారు. రైతులకోసం నిరంతరం ఆలోచించే రైతు పక్షపాత ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించి ఆరోగ్య శ్రీ ప్రవేశ పెట్టిన

రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్

మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని, వైద్యం కోసం ఖర్చు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. నియోజకవర్గంలోని త్రిపురాంతకం, యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లో 14 మందికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి అందజేశారు. 14 మందికి గాను 14 లక్షల 73 వేల రూపాయల చెక్కులు అందజేశారు.

రైతులకు తక్షణమే పంట నష్ట పరిహారం ఇవ్వాలి

గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని బెడుసుపల్లి గ్రామంలో ఇటీవల మాండూస్ తుఫాను ధాటికి దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంటలు నష్టపోయిన రైతున్నలతో మాట్లాడిన గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి. ఈ సందర్భంగా ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మాండూస్ తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో సుమారు 40 వేల ఎకరాల పంటలు నష్టపొయ్యారని ముఖ్యంగా శనగలు, మినుములు, జొన్న, మొక్కజొన్న, పొగాకు, వరి, మిర్చి, పసుపు ఇతరాత్ర పంటలు 26 వేల ఎకరాలలో ఉద్యాన వన పంటలైన పొప్పాయ, జామ, దానిమ్మ, చీని, మామిడి, అరటి, పండ్లతోటలు, పూల తోటలు, కూరగాయల తోటలు ఇతరాత్ర 14 వేల ఎకరాలు మొత్తం కలిపి గిద్దలూరు నియోజకవర్గంలో 40 వేల ఎకరాలు ఈ మాండూస్ తుఫాను ధాటికి రైతన్నలకు పంటనష్టం జరిగిందని శనగ రైతులకు తక్షణమే 20000 నష్టపరిహారం చెల్లించాలని అలాగే మిరప రైతులు కూడా బాగా నష్టపోయారని వారికీ కూడా 40000 వేలు రూపాయలు ఇవ్వాలని అలాగే మినుములు, వరి, పొగాకు, మొక్కజొన్న, జొన్న, పెసలు, పండ్లతోటలు, కూరగాయల తోటలు, ఇతరాత్ర పంటలు నష్టపోయిన రైతులకు ఈ ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వంలో 3 సంవత్సరాల 6 నెలల కాలంలో రైతన్నలు చాలా నష్టపోయారని ఏ ఒక్కరూ సంతృప్తిగా లేరని అన్నారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రైతులకు పిలుపునిచ్చారు. తన హయాంలో నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని రైతులకు వివరించి మరల నాకు ఒక్క అవకాశం ఇస్తే మన గ్రామాలను ఇంకా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీని అధికారంలోకి తీసుకురావాలి

గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రెడ్డిచర్ల పంచాయితీలోని పోసుపల్లి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ అసమర్థతను ప్రజలకు తెలియజేశారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వైసీపీ ప్రభుత్వం వలన మనం గడిచిన మూడు సంవత్సరాల నుండి నరకం అనుభవిస్తున్నామని, టీడీపీ ప్రభుత్వంలో ప్రతి రైతుకు సబ్సిడీ ధరకే డ్రిప్ పైపులు ఇచ్చేవారని, రైతు రుణమాఫీ, సబ్సిడీ, అన్ని వైపుల రైతు కుటుంబాన్నీ ఆదుకొనేవారని కానీ ఒక ఛాన్స్ అని చెప్పి ఈ వైసీపీ ఓటు వేసి మన చెప్పుతో మనమే కొట్టు కుంటున్నామని ప్రజలకు తెలియజేసారు..వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా చంద్రబాబుని తిరిగి సీఎంగా చేసుకుంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ నిధులు అందుతాయని మరియు నిత్యావసర ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, కరెంట్

బిల్లులు తగ్గుతాయని ప్రజలకు తెలియజేసారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో యువతకు జాబ్ క్యాలండర్, ఇండస్ట్రీస్ రాక నిరుద్యోగులు పరిస్థితి అగమ్యగోచరణంగా మారిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రెడ్డిచెర్ల మాజీ సర్పంచ్ అక్కలరెడ్డి కొండారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అక్కలరెడ్డి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొంత వెంకటరెడ్డి, బూత్ కన్వీనర్లు అక్కలరెడ్డి రాజేశ్వరరెడ్డి, వెంగల కొండయ్య, పఠాన్ అక్బర్ వలి, గుర్రం చిన్నప్ప, యూనిట్ ఇంచార్జ్ రఘువర్మ రాజు, హుస్సేన్ బేగ్, సుబ్బారాయుడు యాదవ్, వలి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం డాక్టర్ జెవి సింధుజ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సమావేశానికి హాస్పిటల్ కమిటీ చైర్పర్సన్ మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ కొందరు దాతల సహకారంతో కాన్పుల గదికి ఏసిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాన్పుల గదిని అధునాతనంగా తీర్చిదిద్దాలని అన్నారు. హాస్పిటల్ ఆవరణలో ఉన్న పార్కును హెర్బల్ పార్క్‌గా తీర్చి దిద్ది నామకరణం చేయాలన్నారు. మందులను నిల్వ చేసుకునేందుకు ఐరన్ ర్యాకులు కొనుగోలు చేయాలన్నారు. హాస్పిటల్ వెనుక వైపు ఉన్న షటిల్ కోర్టును ఏర్పాటు చేసుకునేందుకు సిబ్బంది విరాళాలు అవసరమన్నారు మరియు ఇతర ప్రతిపాదనలను హాస్పిటల్ కమిటీ చైర్పర్సన్ ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి మరియు సభ్యుల అనుమతితో ఏర్పాటు చేయుటకు నిర్ణయించడం జరిగింది. ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చు యూనిఫారాలను ఎంపీపీ, ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల వైద్యాధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముందుగా హాస్పిటల్ వెనుక వైపు ఉన్న సెటిల్ కోర్టును ఎంపీపీ ప్రారంభించడం జరిగింది.

నోటీసు

Sec 5 of Limitation ACT

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 149/2021 in O.S.No: 26/2016

S.T. Mahaboob Peeran(died) His LRs. Mulla Meharunnisa Begum and Others

- Pettioners Proposed plaintiffs... 2to7

Vs

S.T. Rahiman (died) His LRs
S.T.Chand Basha & another

- Respondents/Defendants

2nd Respondent
S.T. Chand Basha S/o. Late S.T. Rahiman Muslim, R/o. D.NO: 6/2, Mainroad, Racherla (Vg) (MdL) Prakasam (Dt)

పై నెంబరు దావాలోని 1వ వాది **S.T. Mahaboob Peeran** దావా మధ్యకాలములో చనిపోయినందున, ఆయన **LRs** గా, **2to7** పిటిషనర్లు దావాలో **2to7** వాదులుగా చేర్చమని **LR** పిటిషను మరియు **Abatement set aside** పిటిషను దాఖలు చేయుటలో జరిగిన 123రోజుల ఆలస్యమును మన్నించమని Sec 5 of Limitation ACT ప్రకారం పిటిషను దాఖలు చేసినందున ఇందు విషయమై మీకు పలుమార్లు నోటీసులు పంపగా అవి మీకు ముట్టని కారణముచేత, ఈ దినపత్రిక నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా **5-1-2023వ తేదిన ఉదయం 10.30గంలకు,** పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది : **5-1-2023**

కోర్టు వారి అనుమతితో
V. Srinivasa Rao B.A.L., B.L.,
పిటిషనర్ల తరపు అడ్వకేట్, మార్కాపురం
Cell : 9440510490

జనరల్ నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టులో

ఎంహెచ్‌ఓపి నెం.1/2021

షేక్ మహబున్నీ, భర్త లేట గోరే సాహెబు, డోర్ నెం. 2-176, వేములకోట గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశంజిల్లా.

- పిటీషనరు

Vs

నిల్ - రెస్పాండెంటు

పై నెంబరు ఎంహెచ్‌ఓపి పిటీషన్‌ను పిటీషనరు దాఖలు చేసి ఉన్నది. పిటిషనరుకు **షేక్ కరీమ్ అలియాస్ కరీం సాహెబ్** అను మతిస్థిమితం లేని కుమారుడు కలదు. అతనికి పిటీషనరు భర్త అయిన **షేక్ గోరే సాహెబ్** షెడ్యూలు ఆస్తిని రిజిష్టరు దస్తావేజు ద్వారా చెందించినారు. పిటిషను షెడ్యూలు ఆస్తిని **షేక్ కరీం సాహెబ్** తరుపున పిటీషనరు అమ్మి వచ్చిన డబ్బుతో అతని పోషణ, కనీస అవసరములకు ఉపయోగించుటకు పిటిషనరుకు పర్మిషన్ కోరుచూ పై నెంబరు ఎంహెచ్‌ఓపిను దాఖలు చేసియున్నారు. కావున ఇందు విషయమై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల **తేది : 30-12-2022న ఉదయం 10.30ని॥లకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితంగా తెలియచేయడమైనది.

పిటిషను షెడ్యూలు

ప్రకాశంజిల్లా మార్కాపురం పట్టణంలోని డి.నెం. 10/291, 10వ వార్డులోని 140 చ.గ.ల స్థలంనకు **హద్దులు: తూర్పు:** కుంచల వీరయ్య మహిడి మిద్దె, **దక్షిణం:** బజారు, **పడమర :** చినమసగుండ్ల వెంకటేశ్వర్లు స్థలం, **ఉత్తరం:** షేక్ గోరె సాహెబ్ స్థలం.

(By order of the Hon'ble Court)

వాయిదా : **30-12-2022**

Shaik Shahanaz Begum, B.Com., LLB
Advocate,
Markapuram.

బాలినేనిని కలసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-మార్కాపురం : వైసీపీ రాష్ట్ర నాయకులు, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని గురువారం హైదరాబాద్‌లో మార్కాపురం ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి మర్యాద పూర్వకంగా కలసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ నెల 12వ తేది బాలినేని పుట్టినరోజన్న విషయం తెలిసిందే. అయితే ఆ రోజు ఆయన ఇతర ప్రాంతాల్లో ఉండడంతో వైసీపీ నాయకులు ఆయన్ను కలువలేకపోయారు. ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైసీపీ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ యమ్.షంషీర్ అలీబేగ్, రాష్ట్ర ఎంఎస్ఎంఇ కార్పోరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, మార్కాపురం ఎంపిపి పోరెడ్డి అరుణాచెంచిరెడ్డి, వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య తదితరులు ఉన్నారు.

పేదలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కనిగిరి : వైసీపీ ప్రభుత్వం లోనే పేదలకు పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అవుతున్నా యని ఎమ్మెల్యే బుర్రమధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం కనిగిరి మునిసిపాలిటీ 16వ వార్డులో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కౌన్సిలర్ పులి విజయలక్ష్మి, శీను దంపతుల ఆధ్వర్యంలో వార్డులని మహిళలతో ఎమ్మెల్యే బుర్రకు ఆత్మీయ స్వాగతం పలికారు. శాసనసభ్యులను పెద్ద ఎత్తున పూలదండలతో, శాలువాలతో సత్కరించి హారతులు ఇచ్చి అపూర్వ స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వం నుండి జరిగిన లబ్ధిని తెలియజేస్తూ అందుకు సంబంధించిన పత్రాలను అందజేశారు. వార్డులోని మహిళలు వర్షాకాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నామని డ్రైనేజీ కాలువల సౌకర్యం కల్పించాలని చాలాసార్లు విన్నవించుకున్నా స్పందన లేదని చెప్పడంతో స్పందించిన ఎమ్మెల్యే కమిషనర్ నారాయణరావును పిలిపించి సైడ్ కాలువల నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫూర్, సానికొమ్ము రంగనాయకులరెడ్డి, జడ్పిటిసి కస్తూరిరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్‌లు పులి శాంతి, ఎస్‌వి గోవర్ధన్‌రెడ్డి, మాణిక్యరావు తమ్మినేని సుజాత, ఎంపీటీసీ హజరత్తమ్మ, మైనారిటీ నాయకులు మీరావలి, కౌన్సిలర్లు పెన్నా ఏడుకొండలు, డాక్టర్ రసూల్,అరుణోదర్, సర్పంచ్ నాగేంద్ర పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ మల్లిక గర్గ్ తనిఖీ

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల కేంద్రమైన జరుగుమల్లి పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీల్లో భాగంగా సింగరాయకొండ సర్కిల్ లోని జరుగుమల్లి పోలీస్ స్టేషన్ను గురువారంనాడు జిల్లా ఎస్పీ తనిఖీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ముందుగా స్టేషన్ ఆవరణాన్ని, పోలీసు స్టేషన్‌లోని వివిధ రూములను, వుమెన్ హెల్ప్ డెస్క్, క్రైమ్ మ్యాప్ పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్లకు సంబంధించిన కేసుల్లో దొంగతనాలు, అక్రమ ఇసుక, రోడ్డు ప్రమాదాలు మరియు ఇతర కేసులకు సంబంధించిన సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లను పలు రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. పాత పెండింగ్ కేసులు, క్లిష్టమైన గ్రేవ్ కేసుల్లో పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం చేసారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలని, అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ సచివాలయ మహిళా పోలీ సులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాండూస్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్న సమయంలో గత ఆదివారం టంగుటూరు మండలం, ఎం.నిడమ నూరు సమీపంలో ముసివాగు నీటి మట్టం పెరిగి చప్టాపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండగా ఎం.నిడమనూరుకు చెందిన మారెళ్ల రమణయ్య అనే వ్యక్తి ఉప్పలపాడు నుంచి వస్తూ చప్టా దాటడానికి ప్రయత్నం చేయడంతో వరద నీటి ప్రవాహానికి అతను నీటిలో కొట్టుకుపోయి గల్లంతు అయ్యాడు. చప్టాకు అవతల వైపు విధులు నిర్వహిస్తున్న టంగుటూరు కానిస్టేబుల్ డి.రాజవెంకటేశ్వర్లు వెంటనే స్పందించి స్థానికులు సహకరంతో తాడులు వేసుకుని నీళ్లలోకి దిగి గల్లంతు అయినా రమణయ్య కోసం గాలించి చిల్లచెట్టును పట్టుకుని ఉన్న అతనిని క్షేమంగా బయటకు తీసుకోని వచ్చి వారి కుటుంబ సభ్యులకు ప్రాణాలతో అప్పగించారు. విధినిర్వహణలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వాగులో గల్లంతు అయిన వ్యక్తిని కాపాడిన టంగుటూరు కానిస్టేబుల్ డి.రాజవెంకటేశ్వర్లును జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసపత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, డియస్‌బి డియస్‌పి బి.మరియదాసు, సింగరాయ కొండ సిఐ రంగనాథ్, జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వరరావు, టంగుటూరు ఎస్సై ఖాధర్ బాషా, ఎస్ కొండ ఎస్సై ఫాతిమా, ఎస్పీ సిసి నారాయణ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

విశాలాంధ్ర-యద్దనపూడి : రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని యద్దనపూడి మండల టిడిపి అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి అన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని తనుబోద్దివారి పాలెం గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైకాపాలనలో రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితులను ప్రజల గమనించాలని అన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు రావాలని, వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసిందని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి దయయంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్ళి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించి ప్రతి కుటుంబం యొక్క ఫోన్ నెంబర్ నుండి మిస్డ్ కాల్ యిప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, నాయకులు గుదే తారక రామారావు కారుమూడి శేశిరెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ తెలుగు యువత, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్తి హక్కు చట్టాల అవగాహన పెంపుపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : ఇటీవల కాలంలో దేశంలోని సామాన్య ప్రజానీకానికి ఆస్తి హక్కులు, చట్టాల యెడల అవగాహన లేమిపై ప్రభుత్వ జోక్యం గురించి, అవగాహన ప్రచారాలు, తక్కువ సమయ విధ్యా కార్యక్రమాల నిర్వహణ గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీని వాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయక మంత్రి సోమ్ ప్రకాష్ సమాధానమిస్తూ దేశంలో పలు భిన్న ప్రదేశాలలో "ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ప్రమోషన్ అండ్ మేనెజ్మెంటు స్కీము" ద్వారా సామాన్య ప్రజానీకానికి ఆస్తి హక్కులు, చట్టాల గురించి సమగ్రమైన అవగాహన కలుగ జేయుటకు పలు కార్యకలాపాలను కొనసాగించుచున్నదని, ఈ పథకం "నేషనల్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పాలసీ" క్రింద 2017 లో ప్రారంభించబడినదని, భవిష్యత్తులో సామాన్య ప్రజల అవగాహన అభివృద్ధికి మార్గదర్శకంగా ఉండుటకు ఈ పాలసీ బాగా వుపయోగపడునని తెలిపారు. ఆస్తి హక్కులు మరియు చట్టాలపై దేశ ప్రజలకు సమగ్రమైన అవగాహన పెంపుదల చేయడమే ఈ పాలసీ ప్రధాన ఉద్దేశ్యమని, అవగాహన మరియు సున్నితత్వ కార్యక్రమాలను ముఖ్యంగా పాఠశాలలలో, కళాశాలలలో, విశ్వ విద్యాల యాలలలో, పరిశ్రమ సంస్థలలో చేపట్టబడుచున్నవని, ప్రసిద్ధిచెందిన భౌగోళిక సూచనలు, సాంఘిక ప్రచార మాధ్యమాలు, ప్రచార వీడియోలు, టి.వి.లు, పత్రికలు, శిక్షణా తరగతులు, ఫోటోగ్రఫీ పోటీలు, ఈవెంట్లు, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు మరియు కార్యకలాపాలు మొదలగు వాటిని సమర్ధవంతంగా అమలు చేస్తారన్నారు.

సచివాలయ సిబ్బందికి సన్మానం

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీలోని 7వ సచివాలయం పరిధిలో 14వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన సచివాలయ సిబ్బందికి మరియు వాలంటరీ సిబ్బందికి గురువారం ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన 14వ వార్డు కౌన్సిలర్ నాసరి సుభాషిణి, నాసరి శ్రీను పలువురు వాలంటరీలు, మహిళా పోలీసులు సచివాలయ సిబ్బంది ఈ సందర్భంగా కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ రహమాన్, కమలపాటి వెంకటేశ్వర్లు, పోతు గంటి బాలయ్య, మారు ముత్తు గణేష్ మరియు పలువురు నేతలు హాజరయ్యారు.

రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని అనంతవరం గ్రామంలో జిల్లా రోటరీక్లబ్ గవర్నర్‌కి వెంకటరెడ్డి అధికారికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనంతరం గ్రామంను రోటరీ సేవా సంస్థ దత్తత తీసుకుందామని ఈరోజు గ్రామంలో 100 మంది పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్ల పంపిణీ చేసామని 8 సిమెంటు బెంచీల ఏర్పాటు, పర్యావరణాన్ని కాపాడేందుకు, మొక్కలు నాటించామని రైతులకు రెండు పవర్ స్ప్రేయర్‌ల పంపిణీ, విద్యార్థులకు 300 నోట్ బుక్స్ పంపిణీ, ఊరికి మూడు వైపుల 3 చోట్ల స్వాగత ద్వారాల ఏర్పాటు చేశామని అన్నారు. డాక్టర్ పేర్ని కృష్ణ మెహన్‌చే అమ్మ దంత వైద్యశాల ప్రాజెక్టు ద్వారా నోటు ఆరోగ్యంపై అవగాహన పోస్టులను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో గుదే తారక రామారావు, చిలకలారిపేట రోటరీ క్లబ్ కార్యదర్శి హరిదాసుల శ్రీనివాసరావు, గ్రామ వికాస్ డైరెక్టర్ కొల్లా శివప్రసాద్, కొరిటాల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అధిక మోతాదులో మందులు వాడితే అనర్థాలు

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏవో

విశాలాంధ్ర-తాళ్లూరు : మొక్కజొన్న సాగులో అధిక మోతాదులో మందులు వాడినట్లయితే అనర్థాలు చేకూరు తాయని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఆయన గురువారం మాధవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ ఏడాది ఎక్కువ మొత్తంలో మొక్కజొన్న సాగు చేస్తున్నారని పురుగులను నివారించాలని ఉద్దేశంతో మందులు గుళికలను వాడుతూ ఉంటారని ఆయన అన్నారు. మందులు, గుళికలు మోతాదుకు మించి వాడినట్లయితే మొక్కజొన్న మొక్క వంకర్లు తిరిగి, సడలిపోయి, చనిపోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మొక్కజొన్న మొలకెత్తిన 30 రోజుల తరువాత రెండుసార్లు క్లోరిఫైరిఫాస్ 3 మిల్లీలీటర్ల మందును లీటరు నీటితో కలిపి మొక్క మువ్వ భాగంలో పడేటట్లు పిచికారి చేయాలని సూచించారు. గుళికలను మూడు కిలోల మోతాదులో మాత్రమే వేయాలని అది లేత దశలో మాత్రమే ఉపయోగించాలని ఆయన సూచించారు. ఎక్కువ మోతాదులో గుళికలు వాడినట్లయితే దాని శక్తిని మొక్క తట్టుకోలేక చనిపోయే ప్రమాదం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో మెరుగైన వైద్య సేవలు

వైద్యాధికారి జాస్మిన్

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రైవేటు హాస్పిటల్స్‌కు దీటుగా ప్రభుత్వ ఏర్పాటుచేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ సేవల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వైద్యాధికారిని ఎం జాస్మిన్ అన్నారు. మండలంలోని ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోగల ఉల్లగల్లు గ్రామంలో డాక్టర్ వైయస్సార్ విలేజ్ క్లినిక్ నందు గురువారం 104 ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారిని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు మీ గ్రామాల్లోనే డాక్టర్ వైయస్సార్ విలేజ్ క్లినిక్‌ల వద్దకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఇందులో 25 మందికి బీపీ పరీక్షలు 30 మందికి షుగర్ పరీక్షలు 30 మందికి జలుబులు దబ్బులు 5రికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించి వారికి మందులు పంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఏఎన్ఎం జమీల బేగం, సిహెచ్ఓ శ్రీలత, 104 డీఈవో వెంకట ప్రసాద్, పైలట్ వినోద్ కుమార్, ఆశాలు పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టు ఎరువులతో అధిక ప్రయోజనాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో సేకరించిన తడి పొడి చెత్త ద్వారా తయారైన వర్మీ కంపోస్టు ఎరువులు పంట పొలాల్లో వాడినట్లయితే అధిక ఖర్చులు తగ్గి అధిక ప్రయోజనాలు కలుగుతాయని ఈవోపిఆర్‌డి పి.ఓబులేసు అన్నారు. మండలంలోని ఉల్లగల్లు గ్రామంలో గల పిడబ్ల్యుసి షెడ్లను గురువారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్‌లు తడి పొడి చెత్తను సేకరించి అందులో వానపాములు వేసి వేరువేరుగా ఎండబెట్టి ఎరువులు తయారు చేయడం జరిగిందన్నారు. ఆ ఎరువులను పొలాల్లో వేసినట్లయితే అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ఆ ఎరువుల వలన పండించిన పంటలలో విష తుల్యం లేని ఆహార పంటలుగా పండుతాయి అన్నారు. పెట్టుబడి లేకుండా సహజ సిద్ధమైన ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల అందజేత

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని సంజీవినీ నిరాశ్రయుల నిలయానికి నిత్యావసర వస్తువులు మైదుకూరు చెందిన నేస్తం సేవాసమితి సభ్యులు కొండారెడ్డి రూ.2500 ఆర్థిక సహాయం చేశారు. అదే విధంగా ఆశ్రమానికి నెలరోజులకు సరిపడ నిత్యవసర సరుకులను మేమున్నాం సేవాసమి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి అందజేశారు.

పొట్టి శ్రీరాములు, వల్లభాయ్ పటేల్ వర్ధంతి

తాళ్లూరు

దొనకొండ:

ఒంగోలు టౌన్ :

పామూరు

తర్లుపాడు

పెద్దదోర్నాల :

చీరాల

సంతనూతలపాడు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు ప్రకాశం భవనంలోని వీడియో సమావేశ మందిరం నందు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి జిల్లా రెవెన్యూ అధికారి మరియు కార్యాలయ సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. జిల్లా రెవిన్యూ అధికారి ఓబులేసు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలం వలన భాషా ప్రయుక్త ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిందని, ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని గురించి కొనియాడుతూ ఆయన మన మధ్య లేకపోయినా మనం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పర్యవేక్షకులు, రెవిన్యూ అసోసియేషన్ నాయకులు ఊతకోలు శ్రీనివాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటీసి మారం వెంకటరెడ్డి, ఎంపీడీవో కే యుగకీర్తి తదితరులు పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు ప్రాణాలు అర్పించిన ఘనత పొట్టి శ్రీరాములు దైతే, దేశం పటిష్టత కొరకు పోరాడింది సర్దార్ వల్లభాయ్ పటేల్ అంటూ కొనియాడారు. మల్కాపురం సర్పంచ్ ఎస్.కె కాలేశావలి, బెల్లంకొండ వారిపాలెం సర్పంచ్ పి.సుమలత శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ గూడ సరస్వతీ ప్రభాకర్‌రెడ్డి, ఎంఈఓ జి.సుబ్బయ్య, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని ఎంపీడీఓ వసంతరావునాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్న దేవానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఇరువురి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు బాషను మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములని, ప్రముఖ స్వాంతంత్ర్య యోధుడు, అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో సఫలుడైన వల్లభాయ్‌పటేల్ జీవిత విశేషాలను గుర్తు చేసి వారి సేవా జీవితాలు అందరికి ఆదర్శమంటూ ఎంపీపీ, సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, జడ్‌పీటీసీ మురికిపూడి సుధాకర్, మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీఓ వసంతరావు నాయక్, ఏపీయం జి.వెంకటేశ్వర్లు, ఏపీఓ టి.దేవయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులున్నారు.

విశాలాంధ్ర-తర్లుపాడు : అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి వేడుకలు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, గ్రామ సర్పంచ్ పల్లె పోగు వరాలు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కశ్శెట్టి వెంకట జగన్, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, తాడివారి పల్లి ఎస్ఐ పి ముక్కంటి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారందరూ సంయుక్తంగా మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన మహానాయకుడన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వారి యొక్క బాల్య దశ నుండి మరణించేవరకు ఆయన రాష్ట్ర అవతరణ కోసం చేసిన కృషిని వివరించడం జరిగింది. ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎంపీపీ భూలక్ష్మి, గ్రామ సర్పంచ్ పి వరాలు, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కె.వి జగన్‌లు పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కశ్శెట్టి. వెంకట జగన్ బాబు, సెక్రటరీ జవ్వాజి జనార్ధన్‌రావు, ట్రెజరర్ తుమ్మలపెంట సురేష్, పంచాయతీ సెక్రెటరీ అచ్యుతరావు, ఏపీఎం డి పిచ్చయ్య, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ, దోగిపర్తి మల్లికార్జునరావు, జవ్వాజి వెంకటేశ్వర్లు, గునుపూడి ప్రసాద్, వెంకటేశ్వర్లు గ్రంధి చెన్నకిషోర్, సూరె పవన్, సూరె ఆంజనేయులు, నెహ్రూ యూత్ గౌరవాధ్యక్షులు పుల్లయ్య, వెంకటరమణ, నేరెళ్ల నీలకంఠేశ్వరరావు, నేరెళ్ల కృష్ణ, నేరెళ్ల శివయ్య అగ్ని న్యూస్ ఎడిటర్ కాళంరామకల్లష్ణ, అగ్ని న్యూస్ రిపోర్టర్ నాగార్జున యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : తెలుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి వేడుకలు దోర్నాల మండలంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక నటరాజ్ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి టీడీపీ నాయకులు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఒంగోలు పార్లమెంటు టిఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య ఆధ్వర్యంలో దోర్నాల పట్టణంలోని పొట్టి శ్రీరామ విగ్రహానికి నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు అమర్ హే అంటూ నినాదాలు చేశారు. బట్టు సుధాకర్‌రెడ్డి, రావిక్రింది సుబ్బ రత్నం, దొడ్డ శేషాద్రి, దేసు నాగేంద్రబాబు, పఠాన్ మహమ్మద్ ఖాన్, నాగెళ్ళ సత్యనారాయణ, కొప్పుల సుబ్బారెడ్డి, రావెళ్ళ సత్యనారాయణ, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, షేక్ మౌలాలి, షేక్ వలి, చలమయ్య, సీమరెడ్డి, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నెల్లూరు రోడ్డులో గాంధీ హాస్పిటల్ వద్దనున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బోల్లా మాల్యాద్రి చౌదరిలు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరహార దీక్ష చేపట్టి తన ప్రాణాన్ని త్యాగంచేసిన మహానీయుడు పొట్టి శ్రీరాములు చిరస్మరనీ యుడు అని కొనియాడారు. కార్యక్రమంలో అడుసుమిల్లి ప్రభాకర్, మన్నం రమణయ్య, పందిటి హరీష్, ఇర్రి కోటిరెడ్డి, షేక్ ఖాజా రహంతుల్లా, కొణిజేటి సుభాషిణి, టివికె సుబ్బారావు, ముబీనా మౌలాలి, దేవరపు మాల్యాద్రి, అర్.అర్.రఫీ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చీరాల : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములని, ఆయన జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని చీరాల వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ముక్కోణం పార్క్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీ రాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, నేడు ఆయన వర్ధంతి సందర్భంగా వారి త్యాగాన్ని స్మరించుకొంటూ నివాళులు అర్పించడం మన బాధ్యతని అన్నారు. శ్రీ రాములు అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయసాధనకు కృషి చేద్దామని సూచించారు. అనంతరం ఎంజీసీ మార్కెట్ వద్ద గల నూతనంగా నిర్మిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం పనులను పర్యవేక్షించారు.

విశాలాంధ్ర-సంతనూతలపాడు : వాసవి క్లబ్ మరియు మహిళ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల పొట్టి శ్రీరాములు గాంధీజీ విగ్రహాలకు వాసవి క్లబ్ మండల అధ్యక్షులు గ్రంధి బద్రి నారాయణ వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు అమర్ హే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వివిఎస్ ప్రసాదరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రాణ త్యాగం చేశారని ప్రభుత్వం వెంటనే పొట్టి శ్రీరాములుకు భారతరత్న బిరుదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధి జియల్ ప్రసాదరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జి శరత్‌బాబు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఎస్‌వి సుబ్బారావు, వాసవి క్లబ్ మండల సెక్రటరీ వేమూరి శేషారావు, గ్రంధాలయ పాలకులు కెయస్ నిత్య కళ్యాణ్ రావు, రంగస్థల నట దర్శకులు ఎస్ కె హుస్సేన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నీలిశెట్టి వెంకట సుబ్బారావు, ఎస్ ఉమా, ఎం నాగరాజు, చలువాది శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దారవీడు : స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ జయంతి కార్యక్రమము గ్రంథాలయము నందు నిర్వహించడమైనది. పొట్టి శ్రీరాములు చిత్రపటమునకు గ్రంథపాలకుడు దొండపాటి వెంకటసుబ్బారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

బీజేపీ మండల కమిటీ శక్తి కేంద్రాలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు ప్రకాశం జిల్లా అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రవాస యోజనలో భాగంగా గురువారం మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో ప్రవాస యోజనలో భాగంగా కార్యకర్తలను సమన్వయం చేసుకొని మండలంలో మండల కమిటీలు శక్తి కేంద్రాల సమావేశలు ఏర్పాటు చేసి, బూతు స్థాయి కార్యకర్తల నియామకం పూర్తి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ తెలిపారు. అలాగే బూత్ కమిటీ అధ్యక్షులుగా షేక్ తాజూన్, షేక్ మహబుబ్‌బాషా, సయ్యద్ ముత్తుజావలి, సయ్యద్ మూత్తుజాబిలు బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది ఆని తెలిపారు. అలాగే పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పొట్టిశ్రీరాములు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ ఖాసీంపిరా, బొచ్చు మల్లారెడ్డి, అంబటి అల్లురెడ్డి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. టిడిపి విజయం కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని, పార్టీలో కష్టపడే వారికే భవిష్యత్తులో అన్ని విధాల అండగా ఉంటానని అన్నారు. గురువారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లోని ఉగ్ర క్యాంపు కార్యాలయంలో కనిగిరి మున్సిపాలిటీ, కనిగిరి మండల టీడీపీ నాయకులకు సమావేశం నిర్వహించారు. రాజకీయం అంటే వ్యాపారం కాదని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడమే రాజకీయమన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఒక్కసారి ఛాన్స్ ఇచ్చినందుకే రాష్ట్రం ఆర్థిక పురోభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. ప్రతి పంచాయతీల్లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి వైసిపి పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో గల శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయ పూజారి సాయిరాం ఉదయం నుండి బాబా మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలతో, పూలమాలలతో అందంగా అలంకరించి, కాకడ హారతి తదితర ప్రత్యేక కార్యక్రమాల ద్వారా పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని నైవేద్యాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం కొత్తపాలెం గ్రామానికి చెందిన కోట కోటిరెడ్డి దేవాలయంలోని భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఆర్చరీలో 'పేస్' విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-ఒంగోలు : ఇటీవల కాకినాడ జెఎన్‌టియు పరిధిలో విజయవాడ అమృత సాయి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో ఆర్చరీ విభాగంలో ప్రథమ స్థానంలో పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబిఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న బి.గోపిచంద్ నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ గోపిచంద్‌ను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూఈనెల 22 నుండి 28 వరకు పంజాబ్‌లోని గురుకుషి విశ్వవిద్యాలయంలో నిర్వహించే అంతర్ విశ్వ విద్యాలయాల ఆర్చరీ పోటీలలోకూడా మంచి ప్రతిభ చూపాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికె మూర్తి, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ డాక్టర్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని గాలికి వదిలిన వైసీపీ ప్రభుత్వం

- పువ్వాడ, బీఎంసీ

విశాలాంధ్ర-పామూరు : అభివృద్ధిని గాలికి వదిలేసి తమ ఇష్టానుసారం ప్రభుత్వ పెద్దలు దోసుకు తింటున్నారని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు మాజీ జెడ్పిటిసి బోల్లా మాల్యాద్రి చౌదరిలు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక విరుగుడు రోడ్డు, అబ్దుల్ కలాం సెంటర్ లలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి అసమర్థ పాలన గురించి ఇంటింటికి తెలియపరుస్తూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో కడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పందిటి హరీష్, మన్నం రమణయ్య, ఇరి కోటిరెడ్డి, షేక్ ఖాజరాంతుల్లా, దేవరపు మాల్యాద్రి, ముబీనా మౌలాలి, ఆర్ఆర్ రఫీ, మద్దిశెట్టి రమాదేవి, షేక్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

త్వరగా డంపింగ్ యార్డ్‌ను పూర్తి చేయండి

- ఏపీవో జీవరత్నం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని జగన్నాధపురం గ్రామ పంచాయతీలో సుమారు 6,40,000 వేల రూపాయల వ్యయంతో రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్ పనులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నిర్వాహకులతో ఏపీవో జీవరత్నం మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ పనులను ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీవో జీవరత్నం సంబంధిత నిర్వాహకులతో అన్నారు. మండలంలో నిబంధనల ప్రకారం డంపింగ్ యార్డులను సకాలంలో పూర్తిచేసి గ్రామాభివృద్ధికి తోడ్పాలని ఆయన కోరారు. అన్ని పంచాయతీలలో చేపడుతున్న డంపింగ్ యార్డ్ నిర్వాహకులకు తగిన సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ జీవరత్నంతో పాటు ఈసీ పెద్దన్న, గంటా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శారదామాత జయంతి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని రామకృష్ణ ధ్యాన మందిరంలో గురువారం శారదామాత 170వ జయంతి రామకృష్ణ ధ్యాన మందిరం అధ్యక్షులు పూనూరు హనుమంతారెడ్డి బి.విజయమ్మ దంపతుల ఆధ్వర్యంలో శారదామాత 170వ జయంతిని ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావంగల ప్రసూనలక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయులు మద్దుల సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ శారదామాత శాంతి స్వరూపురాలు, సద్భక్తి, దయ, ప్రేమ భావాలతో ఆధ్యాత్మికానికి ఆదర్శ మహిళగా పేరు ప్రఖ్యాతులు గడించారాన్నారు. రామకృష్ణ పరమహంస పరమపదించిన తర్వాత వారి బాధ్యతలను శారదామాత నిర్వహించారు. వారిలో స్వామి వివేకానంద శారదామాత అడుగుజాడల్లో నడుస్తూ ప్రపంచ ఆధ్యాత్మిక సృష్టికర్తగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న భక్తాదులకు వేల్పుల రాజు జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు వేల్పుల ఆవులమ్మ, వేల్పుల ఆవులయ్య భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. వారికి రామకృష్ణ ధ్యానమందిరం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు తాలూకా వైఎస్ఆర్ సిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు బోగోలు పోలయ్య, బ్రహ్మయ్య, బ్రహ్మానందరెడ్డి, గంగిరెడ్డి, ఈ వెంకట్రామిరెడ్డి, వేమారెడ్డి, ఎం వెంకటరామిరెడ్డి అనేక గ్రామాల నుండి రామకృష్ణ భక్తులు మహిళా భక్తులు అధికంగా పాల్గొని విజయవంతం చేశారు. పాల్గొన్న భక్తాదులకు పూనూరు హనుమంతారెడ్డి దంపతులు, పూజారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

మహిళలకు చీరలు, కుట్టు మిషన్ల పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్ కేర్ ఇండియా సేవా సెంటర్‌లో గురువారం కేర్ ఇండియా ప్రెసిడెంట్ పివి జాన్, మోలి జాన్ వారి సహకారంతో పేద మహిళలకు చీరలు, కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని కేర్ ఇండియా సంస్థ డైరెక్టర్ బాబి జాన్ అన్నారు. ఈ సందర్భంగా కేర్ ఇండియా సంస్థ డైరెక్టర్ బాబీ జాన్ మాట్లాడుతూ కేర్ ఇండియా సేవా సెంటర్ ద్వారా వితంతు,వికలాంగుల, నిరుపేదలైన 150 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది.కేర్ ఇండియా సంస్థ ద్వారా ఉచితంగా టైలరింగ్ నేర్చుకున్న వారికి 20మందికి టైలరింగ్ మిషన్లు సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా తాగునీటితో ఇబ్బందుపడుతున్నటు వంటి ప్రాంతాలో బోర్లు వేసి త్రాగునీటి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. నిరు పేదలై తల్లి తండ్రిని కోల్పోయిన బాలుర బాలికలకు ఉచితంగా ప్రత్యేకమైన వసతి గ ృహం కల్పించి నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి విద్యార్థులకు చదువు నేర్పించడం పాఠశాలకు వెళ్లే పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ ఇండియా ప్రతినిధులు అమర్ కుమార్,జాన్ పీటర్, రబ్బుని కేర్ ఇండియా సంస్థ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-కంభం : విజ్ఞాన విపంచిని మీటిన విద్యార్థులు విరించిగా చరిత్రలో నిలిచివుంటారని మండల విద్యాశాఖ అధికారి బి.మాల్యాద్రి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటుచేసిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన అలరించి, అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి వైజ్ఞానిక ప్రదర్శనలోని పలు ప్రాజెక్టులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని, బాలలను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శన అభినందనీయమని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రి,పేరెంట్స్ కమిటీ చైర్మన్ మార్క్ ఆశీర్వాదం మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు వేదికగా నిలుస్తాయని అన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో రైతు మనుగడ ప్రశ్నార్థకం

విశాలాంధ్ర-అద్దంకి : వైసీపీ ప్రభుత్వంలో రైతు మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వైసీపీ ప్రభుత్వ తీరుపై తీవ్రంగా దుయ్యబట్టారు. గురువారం ఆయన మండలంలోని పేరాయపాలెంలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న పొగాకు తోటలను రైతులతో కలసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవరగంలో తుఫాన్ వల్ల పూర్తిస్థాయిలో పంటలు నీటిలో మునగడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో దాదాపు లక్ష ఎకరాలకు పైగా పంటలు దెబ్బతిన్నాయన్నారు. 30శాతం విపత్తుల వల్ల దెబ్బతింటే 70శాతం రాష్ట్ర ప్రభుత్వ అవగాహన లేమితో రైతాంగం నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం 20వేల రూపాయలు పొగాకు బోర్డు నుండి మరో 20వేల రూపాయలు నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలని కోరారు. అదే విధంగా బ్యారన్‌కు రూ.50వేలు అడ్వాన్స్‌గా ఇచ్చి పొగాకు కొనుగోళ్ళ సమయంలో రికవరీ చేసేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు విస్తృతంగా పర్యటించి పూర్తి స్థాయిలో గణన చేపట్టి పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎటువంటి ఆంక్షలు లేకుండా నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే రవికుమార్ డిమాండ్ చేశారు.

తుఫాన్‌కు దెబ్బతిన్న పొగాకు తోటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

పొగాకు రైతులను ఆదుకోండి

పొగాకు బోర్డు డైరెక్టర్‌కు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధుల వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : మాండస్‌తుఫాను కారణంగా దెబ్బతిన్న పొగాకు పంటకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని టిడిపి ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా ప్రకాశంజిల్లాలో పొగాకు పంటను సాగు చేస్తున్నారు. ప్రధానంగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలో ఈ పంటను రైతాంగం విస్తారంగా సాగు చేస్తారన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సుమారు 47,652 హెక్టార్లలో పొగాకు పంట సాగవుతుందని తెలిపారు.ఇటీవల మాండస్ తుఫాను వల్ల కురిసిన వర్షాలకు పొగాకు రైతాంగం కోలుకోలేని స్థితిలో ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 75శాతం పంటలు నీట మునిగి పంట మొత్తం దెబ్బతిన్నాయన్నారు. కోటి ఆశలతో సాగుచేసిన అన్నదాతలకు ఈ తుఫాను తీవ్ర వేదనను మిగిల్చిందన్నారు. ఒక్కొక్క రైతు ఎకరానికి 25వేల నుంచి 70వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయారన్నారు. ఆకు కొట్టడానికి వచ్చిన పంటలు సైతం దెబ్బతిన్నాయన్నారు.దీంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ప్రతి ఏడాది డిసెంబర్ నెలలో వచ్చే తుఫాన్ల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వరుసగా సంభవిస్తున్న తుఫానుల కారణంగా రైతంగం కోలుకోలేని స్థితిలో ఉందన్నారు.బ్యారన్‌కు రూ.50వేలు అడ్వాన్స్‌గా వడ్డీ లేని రుణం అందజేసి పొగాకు అమ్మకం సమయంలో వసూలు చేసేలా రైతాంగానికి చేయుతనందించాలని రైతుల నుంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. వారికి అండగా నిలిచేందుకు రైతుల డిమాండ్ అంగీకరించాలని కోరారు.పొగాకు బ్యారన్‌కు ఇన్సూరెన్స్ ఉన్నట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం పంటలకు క్రాఫ్ ఇన్సూరెన్స్ ఇస్తుందన్నారు. కానీ ప్రభుత్వం, పొగాకు బోర్డు పంటలకు ఇన్సూరెన్స్ ఇవ్వడం లేదన్నారు. వచ్చే సీజన్ నుంచి పొగాకు పంటకు ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టి ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకునేందుకు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని ప్రత్యేకంగా కోరారు. నష్టపోయిన రైతాంగానికి బ్యాంకు రుణాలను రీ షెడ్యూలు చేయించాలని టొబాకో బోర్డును కోరారు. భూమాతను నమ్ముకొని కోటి ఆశలతో సాగు చేసిన పంటలన్నీ నీటిపాలయ్యాయన్నారు. పొగాకు రైతు కోలుకునేందుకు రైతాంగానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, కొండపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, దామచర్ల సత్య పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాల నందు మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగాయి. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తాము తయారుచేసిన నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి బి మస్తాన్ నాయక్ విచ్చేశారు. వివిధ రంగాలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శన కనపర్చిన వాటిని జిల్లా విద్యా వైజ్ఞానిక సదస్సుకు ఎంపిక చేశారు. బొమ్మలాపురం హెడ్మాస్టర్ సన్నిధి కిషోర్ కిరణ్ కుమార్ పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ కరీం ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవం పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టిశ్రీరాములు అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కొంజేటి వెంకట సురేష్ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ఉప్పుగుండూరు ఆధ్వర్యంలో పార్క్ సెంటర్ లోని శ్రీరాముల విగ్రహానికి గురువారం పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకట సురేష్ బాబు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మున్నంగి వెంకటరావు అమరా వేణు, పులకణం రాజా, దేసు రవి, సుధాకర్ పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-వెలిగండ్ల : సర్వసభ్య సమావేశానికి అధికారులు రాకపోతే ప్రజల సమస్యలు తీర్చేది ఎవరని జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ రామణ మహాలక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నందున అధికారులు సమయపాలనతో పాటు తప్పకుండా హాజరై సర్పంచులు ఎంపీటీసీలు ప్రజల నుంచి పలు రకాల సమస్యలను తీసుకొని సమావేశానికి హాజరవుతారని సంబంధిత అధికారులు రాకపోతే సమస్యలను ఎవరితో చర్చించాలని తీవ్రంగా ఆయన అసంత ృప్తి వ్యక్తపరిచారు, మండుస్ తుఫాన్‌తో రైతులు శనగ కంది మినుము బొబ్బర్లు పంటలు పూర్తిగా నీట మునిగినవని మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశానికి రాకుండా ఉండే అంత పని మీకు ఏమైనా ఉందా అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు హాజరు కావాల్సిందేనని తెలిపారు. ఎంపీడీవో తాతపూడి సుకుమార్, వైస్ ఎంపీపీలు ఎర్రబోయిన భారతి, తాతపూడి మేరీ పుష్ప, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచులు కటికల రిబ్కా, శ్యామల కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పునరావస కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

విశాలాంధ్ర-అద్దంకి : గుండ్లకమ్మ ప్రాజెక్టు పునరావస కాలనీలలో మౌళిక వసతులు కల్పించాలని ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమాదేవికి మణికేశ్వరం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గురువారం ప్రాజెక్టు ముంపు గ్రామమైన మణికేశ్వరంలో ప్రాజెక్టు అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ముంపు గ్రామమైన మణికేశ్వరం పునరావాసకాలనీలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదని, ఆర్అండ్ఆర్ పునరావాస కాలనీలలో నేటికి మౌళిక సదుపాయాలు విద్యుత్,రోడ్లు,ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎదుట గ్రామస్థులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.సామాజిక వర్గాల వారీగా స్మశానాలు, మసీదు, ముంపు గ్రామంలో నివసిస్తున్న తమకు పునరావాస కాలనీలలో ఇళ్ళు నిర్మించి గృహ ప్రవేశాలు జరిగే వరకు అన్ని వసతులు కల్పించాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగాలి

విద్యార్థులకు ఎంపీపీ పోరెడ్డి పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : విద్యార్థులలో శాస్త్రీయ భావాలను పెంపెందిస్తూ, విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తికి, వైజ్ఞానిక ఆలోచనల అనురక్తికి సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తుందని, తద్వారా శాస్త్రీయాభివృద్ధి జరిగి సమాజ వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎంపిపి పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై ప్రసంగించారు. శాస్త్రీయ ఆలోచనలకు బాలుర ఉన్నత పాఠశాల వేదిక కావడం, దీనికి తోడు విద్యార్థులు ఎంతో ఉత్సాహం చూపడం హర్షణీయమని జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి ప్రదర్శనలో ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్, హెల్త్ అండ్ క్లీన్ నెస్, సాఫ్ట్ వేర్ యాప్స్,ఎన్విరాన్మెంటల్ అండ్ క్లైమేట్ చేంజ్, మేథమేటికల్ మోడలింగ్ లాంటి ఐదు విభిన్న అంశాలలో డెబ్బయికి పైగా ప్రాజెక్టులు ప్రదర్శించగా, ఒక్కొక్క విభాగానికి ప్రథమ శ్రేణిలో ఎంపికయిన ప్రాజెక్టులు జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొంటాయని మండల విద్యాశాఖాధికారి బి. రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన విద్యార్థులకు అధికారులు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వివిధ పాఠశాల నుండి విచ్చేసిన సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని పరిశీలించిన జనసేన

విశాలాంధ్ర-రాచర్ల : నియోజకవర్గ జనసేన ఇంచార్జీ బెల్లంకొండ సాయిబాబు ఆదేశాల మేరకు రాచర్ల మండల నాయకులు వెంకటేశ్వర్లు, జనార్ధన్, వెంకటరావుల ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో మాండున్ తుపాన్ వలన నష్ట పోయిన రైతులను మరియు పంటపొలాలను పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్ట పోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని నష్టపోయిన పంటను ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల జనసేన పార్టీ కార్యకర్తలు గుమ్మల శేఖర్, అరుణ్, రామకృష్ణ, తేజ పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : హసన్ ఫాతిమా, అజీమా బేగం స్మారక ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యకులు షేక్ మహబూబ్ జాన్ కుమారుడు హుమాయున్ పుట్టినరోజు సందర్భంగా నగరంలో నిరాశ్రయులైన ఫుట్ పాత్ మీద నిదురించే వారికి చలినుంచి రక్షణ కలిగించేందుకు దుప్పట్లు పంపిణీ చేశారు. నగరంలోని కేసవస్వామిపేటలో గల శ్రీప్రసన్న చెన్నకేసవస్వామి దేవస్థానం వద్ద, లాయరుపేట సాయిబాబా మందిరం వద్ద, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద మూడు విడతలుగా 40 దుప్పట్లు పంపిణీ చేశారు. మాండూస్ తుపాను కారణంగా చలికి ఇబ్బందులు పడుతున్న వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో దుప్పట్లు పంపిణీ చేసినట్లు సంస్థ అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్ తెలిపారు. ఈ కార్యక్రంలో పాల్గొన్న ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడారు.

శాస్త్రవేత్తల సూచనలతో పంటలను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం తూర్పు వీరాయపాలెం, సామంతపూడి, రాజంపల్లి గ్రామాల్లో మాండస్ తుఫాను ప్రభావం వలన కురిసిన వర్షంతో దెబ్బతిన్న పంటలను సందర్శించి రైతులకు తగు సూచనలు చేయటానికి ఎ.అర్.ఎస్ శాస్త్రవేత్త రాజేష్ చౌదరి, మండల వ్యవసాయాధికారి వి బాలకృష్ణా నాయక్ సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా తూర్పు వీరాయపాలెం మరియు సామంత పూడిలో శనగ పంటను కాపాడుకోవడానికి ముందుగా పొలంలో ఉన్నటువంటి అధిక నీటిని తీసివేసి అధిక నేమ్ము తట్టుకోవడానికి యూరియా లేదా 13-0-45 లేదా 19-19-19 ఎకరాకు 1 కిలో చొప్పున పిచికారీ చేసుకోవాలని తెలిపారు. వరి పంటలో కోసిన ధాన్యాన్ని పరిశీలించి మొలక రాకుండా ఉప్పు కలిపిన ద్రావణాన్ని కోసిన వరి పణలపై పిచికారీ చేసుకోవాలని తెలిపారు రాజంపల్లి గ్రామంలో పొగాకు, అలసంద పంటను సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. మిరప పంటను పరిశీలించి పొలంలో ఉన్నటువంటి అధిక నీటిని తీసివేసి అధిక నెమ్మును తట్టుకోవడానికి యూరియా లేదా 13-0-45 లేదా 19-19-19 ఎకరాకు 1 కిలో చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు.

సైన్స్ ఫెయిర్‌లో 'సాయిబాబా'

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : విజయవాడలో డిసెంబర్ 13, 14న జరిగిన సిబిఎస్ఇ రీజనల్ లెవెల్ సైన్స్ ఫెయిర్‌కు సాయిబాబా సెంట్రల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులైన ఎ.అమోఘశౌరి మరియు స్వయం ప్రకాశ్ పాల్గొన్నారు. వీరి ప్రాజెక్ట్ యఫ్.యమ్ ఇంటర్ కమ్ ఎఫ్ఎం. ఈ ప్రాజెక్ట్ ఢిల్లీలో నిర్వహించబడే జాతీయస్థాయి పోటీలకు న్యాయ నిర్ణేతలచే ఎంపిక చేయబడింది. అంతర్జాలం సహాయం లేకుండా ఉపయోగించే ఇంటర్ కమ్ ఎఫ్ఎం అనే పరికరం విపత్తుల సమయంలో మనం వినియోగించవచ్చు. ఇది ఐఆర్‌సి, వీఓఐపి మెస్ నెట్ వర్కింగ్ మరియు ఫ్రీక్వెన్సీ మాడ్యులేషన్ అనే సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పనిచేస్తుంది. విద్యార్థులు ప్రాజెక్ట్ ఆవశ్యకత గురించి వివరించిన పద్ధతి అక్కడకు వచ్చిన వారందరినీ ఆకట్టుకుంది. పాఠశాల కరస్పాండెంట్ జి.వి భాస్కర్, ప్రిన్సిపాల్ ఎం .మహేష్ గారు విద్యార్థులను ప్రాజెక్ట్ఇంఛార్జ్ ఉపాధ్యాయుడు సుదర్శన్‌ని ప్రశంసించారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా అవకతవకలపై విచారణ చేయాలి

- ఎమ్మెల్సీ అభ్యర్థి వీర భద్రాచారి ఈసీకి లేఖ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియలో జరిగిన అనేక అవక తవకలపై ఎన్నికల సంఘం చిత్త శుద్ధితో విచారణ జరిపిం చాలని తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గ శాసనమండలి అభ్యర్థి జి వీరభద్రాచారి ఎన్నికలసంఘం కమీషనర్ ముఖేష్ కుమార్ మీనాను లేఖ ద్వారా కోరినట్లు తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రజా స్వామ్య బద్ధంగా, పారదర్శకంగా నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, వేలాది డూప్లికేట్ ఓట్లు, అనర్హులును ఓటర్లుగా నమోదు చేయడంలో ఉద్యోగుల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి డిసెంబర్ 31 నాటికి విడుదల చేసే తుది ఓటర్ల జాబితా లోపాలతో లేకుండా సవరించాలని లేఖలో కోరినట్లు వీర భద్రాచారి తెలిపారు.

జీవన ప్రమాణాలు పెంచుకోండి

విశాలాంధ్ర-చీరాల : బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం పొందిన వారు తమ జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి వైఎస్ఆర్సీపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. వాడరేవులో ప్రమాదానికి గురై పడవ కాలిపోయిన బాధితురాలు దోనే పొలేరుకు వెలుగు ఏపీఎం సుబ్బారావు సహకారంతో ఐదులక్షలు బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పించగా బ్యాంక్ డిడిని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి, కరణం వెంకటేష్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి,వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌లు మాట్లాడుతూ డ్వాక్రా రుణాలు వినియోగించుకొని మహిళలు తమ ఆర్థిక స్థితిగతులు మెరుగు పరుచుకోవాలని అన్నారు. పది లక్షలు విలువైనపడవ కాలిపోయిన బాధిత మహిళ కుటుంబానికి ఏపీఎం సుబ్బారావు, బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేసినందుకు అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో విఓఏ నాగరత్నం,వాడరేవు మాజీ సర్పంచ్ ఏరిపిల్లి రమణ పాల్గొన్నారు.

భవిష్యత్తు ప్రయోగాల మార్గదర్శనం కోసమే వైజ్ఞానిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-చీరాల : విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసి భావిశాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు విద్యాశాఖ ప్రతి యేటా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని చీరాల మండల విద్యా శాఖాధికారి డి.నాగేశ్వరరావు అన్నారు. జిల్లాస్థాయి ప్రదర్శనను నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ సన్నద్ధమవుతోన్న వేళ దానికి సన్నాహకంగా పేరాల ఆంధ్ర రత్న పురపాలక మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనని గురువారం ప్రారంభించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు వారి ఆలోచ నలకు పదునుపెట్టి కొత్త కొత్త ఆవిష్కరణలను రూపొందించాల్సి ఉంటుందని, రెండేళ్లుగా ఆన్‌లైన్ ద్వారానే వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించగా ఈ యేడాది ప్రత్యక్షంగా ప్రదర్శనను నిర్వహించేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. మండలంలోని పది హైస్కూల్ లనుండీ 43 ప్రదర్శనలు రాగ న్యాయ నిర్ణేతలుగా శ్రీ గౌతమి కళాశాల లెక్చరర్‌లు భరత్, మస్తాన్‌రావు, ఎం శ్రీనివాసరావులు వ్యవహ రించారు. సైన్స్‌లో ప్రతిభ కనబరుస్తూ ఉన్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. నోడల్ ప్రధానో పాధ్యాయులు బిసాల్మన్, రావి వెంకట రమణ, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి సైన్స్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, గాంధీ, శ్రీనివాస్ యలమందేశ్వరరావు, ఉపాధ్యాయురాలు సిహెచ్ మాధవి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మైనంపాడు విద్యార్థిని

విశాలాంధ్ర-సంతనూతలపాడు : రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మండలంలోని మైనంపాడు జూనియర్ కాలేజీ విద్యార్థిని కె ఎస్తేరురాణి ఎంపికయిందీ. కందుకూరు టీఆర్ఆర్ జూనియర్ కాలేజీలో జరిగిన ఎంపికలలో హాకీ అండర్ 19 విభాగంలో తమ విద్యార్థి ఎంపికయిందని పాఠశాల పీడి వనజ పిఈటి రవికుమార్ తెలిపారు. ఎంపికయిన విద్యార్థి ఈ నెల 30,31 జనవరి 1న అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేష్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మిరప పైరులో నల్ల తామర ఆశించిందని దానిపట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎల్ రాజస్ చౌదరి అన్నారు. మండలంలోని కెల్లంపల్లి, ముండ్లమూరు గ్రామాలలో గురువారం పైర్లను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలసంద పైరును పరిశీలించి పైరుపై 13-0-45 ఎరువును ఒక ఎకరానికి రెండు కేజీలు చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయాలన్నారు. ఇలా చేయడం వలన అధిక వర్షాలకు నష్టపోకుండా కాపాడుకోవచ్చు అని తెలిపారు.